
మన ప్రజా ప్రతినిధి
ప్రశ్నించడం కోసం...?
RNI NO. TELTEL/2023/90455
తెలుగు దినపత్రిక
ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :246 సోమవారం జూన్ 29 2026, పేజీలు - 4 వేల : 2/-
epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# ప్రభుత్వానికి పన్ను చెల్లించిన మాకు ముడుపులు చెల్లించాల్సిందే అంటున్న

# హుజూరాబాద్ సబ్ రిజిస్ట్రార్



**కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కేంద్రంగా సామాన్యులకి చుక్కలు చూపిస్తున్న సబ్ రిజిస్ట్రార్?ప్రభుత్వానికి పన్ను చెల్లించిన ఎస్ ఆర్ ఓ కి సైతం ముట్టచెప్పాల్సిందే...?ఒక్కో రిజిస్ట్రేషన్ కి గరిష్టంగా 50,000 యాభై వేల రూపాయల నుండి 10.0000 లక్ష రూపాయల వరకు వసూళ్లు ఇది సీజనల్ ఎం కాదు నిత్యకృత్యంగ వసూళ్ళ నాట్య గలగల...? ఏదైనా వివాదం అనిపిస్తే చాలు లక్షల పై మాటే అని గుసగుసలు వినిపిస్తున్నాయి...?నిన్న మొన్నటి వరకు ఆధారాలు పంపండి చర్యలు తీసుకుంటాను అన్న డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ నాడు రాజకీయం ప్రదర్శిస్తున్నారు బేరం కుదిరిందేమో అని అనుమానాలకి దారిసిస్తుంది...?మరీ ఇంత తంతు జరిగుతున్న ఇన్ని వార్త కదనాలు ప్రచురిచితం అవుతున్న చింత చచ్చిన పులుపు చావలేదు అన్నట్లుగా అదే వసూళ్ళ జోరు కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ...? ఎన్ని ఆధారాలు వున్న కూడా నేను సత్య హరిచంద్రుండ్ని అంటున్న ఆ హుజురాబాద్ సబ్ రిజిస్ట్రార్...?ఏసీబీ నిఘా వ్యవస్థ జిల్లాలో జాడనేలేదు అని చెప్పాలి హుజురాబాద్ జిల్లాలో...? తీగ లాగితే డొంక కదిలినట్లు హుజురాబాద్ సబ్ రిజిస్ట్రార్ పై నిఘా వహిస్తే మాత్రం బినామీలు బైటకి వస్తారు అనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి ! ఇప్పటికైనా ఏసీబీ నిఘా వ్యవస్థ ఎస్ ఆర్ ఓ పై వేటు పడేనా చూడాలి...?**






(తెలంగాణ స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం )//మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక నిఘాలో భాగంగా:కరీంనగర్ జిల్లా హుజురాబాద్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కేంద్రంగా సామాన్యులకి చుక్కలు.. చూపిస్తున్నారు మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక కు చిక్కిన ఆధారాలు ఎన్నో. "ప్రభుత్వానికి పన్ను చెల్లించిన ఎస్ ఆర్ ఓ కి సైతం ముడుపులు ముట్టచెప్పాల్సిందే.? ఒక్కో రిజిస్ట్రేషన్ కి గరిష్టంగా లక్షల్లో డబ్బులు ముక్కు పిండి వసూళ్లు చేస్తున్నారు ఇది సీజనల్ ఎం కాదు నిత్యకృత్యంగ వసూళ్ళ నాట్య గలగల. ఏదైనా వివాదం అనిపిస్తే లక్షల పై మాటే అని గుసగుసలు:! హుజురాబాద్ లో వినిపిస్తున్నాయి.?నిన్నమొన్నటి వరకు ఆధారాలు పంపండి చర్యలు తీసుకుంటాను అన్న డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ నాడు రాజకీయం ప్రదర్శిస్తున్నారు బేరం కుదిరిందేమో అని అనుమానాలకి దారిసిస్తుంది. మరీ ఇంత తంతు జరిగుతున్న ఇన్ని వార్త కథనాలు ప్రచురిచితం అవుతున్న అదే వసూళ్ళ జోరు హుజురాబాద్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో . ఇన్ని ఆధారాలు వున్న కూడా నేను సత్య హరిచంద్రుండ్ని నాకు ఏమీ తెలియదు అంటున్న సబ్ రిజిస్ట్రార్. ఏసీబీ నిఘా వ్యవస్థ జిల్లాలో జాడనేలేదు అని చెప్పాలి కరీంనగర్ జిల్లాలో. తీగ లాగితే డొంక కదిలినట్లు సబ్ రిజిస్ట్రార్ పై నిఘా వహిస్తే బయటకు వస్తే మాత్రం బినామీలు బైటకి వస్తారు అని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి ?రాష్ట్రంలో ఎటు చూసిన పలు కార్యాలయాలపై ఏసీబీ విజిలెన్స్ దాడులు నడుస్తున్నప్పటికీ ఈ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మాత్రం పూర్తిగా ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి కోట్లు కొల్లగొడుతున్నారు. అనే ఆరోపణలు వస్తున్నాయి ?రియల్ ఎస్టేట్ కి భూములకు అండగా ఉంటూ ప్రభుత్వ నిబంధనలు పక్కకు పెట్టి చాకచక్యంగా రియల్ ఎస్టేట్ వారికి రిజిస్ట్రేషన్ చేసి పెట్టారు అనే వాదనలు బలంగా వినిపించాయి. అసలు కోసమేరుపు ఏమిటి అంటే ఆ కార్యాలయంలో అసలు రిజిస్ట్రార్ పెత్తనం కంటే బైట వారిది డాక్యుమెంట్ రైటర్ల దే ఎక్కువగా హడవుడి ఉంటుంది అంటే నమ్మక తప్పదు అసలు తన కార్యాలయలో జరిగే ప్రతి లావాదేవీలు అన్ని తన కనుసన్నలో జరుగుతున్నా నాకు ఏమీ తెలియదు అంటున్న సబ్ రిజిస్ట్రార్ శ్రీరంగ నీతులు చెపుతారు సబ్ రిజిస్ట్రార్ రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు, హుజురాబాద్ లో ఉన్న సబ్ రిజిస్ట్రార్ స్నేహ పూర్వక సంబంధంతోకోట్ల రూపాయల్లో రియల్ డీల్ జరుగుతుంది అని చెప్పుకోవచ్చు అసైన్డ్,ఇనాం,ప్రభుత్వ భూములలో కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు వందలాది ఎకరాల్లో అక్రమంగా వెంచర్లు నిర్మాణం చేస్తున్నారు. రియల్ ఎస్టేట్ కి అడ్డాగా మారిపోయిన కరీంనగర్ జిల్లా హుజరాబాద్ సబ్ రిజిస్ట్రార్ పై చర్యలు తీసుకోవడం జిల్లా రిజిస్ట్రార్ విఫలం అయ్యారు అంటే అవును అనే అనుమానం కలుగుతుంది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పై ఏసీబీ విజిలెన్స్ అధికారుల వేటు పడేనా అని హుజురాబాద్ ప్రజలు కోరుతున్నారు వేచి చూడండి అతి త్వరలో మీ ముందుకు మరో సంచలనాత్మక కథనంతో మీ మా మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రికలో

## కంటైనర్‌ను వెంబడించి పట్టుకున్న యువకులకు సన్మానం చేసిన ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డి




మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట, జూన్ 28:చేగుంట జాతీయ రహదారి (ఎన్ ఎచ్ 44) పై శనివారం మధ్యాహ్నం కర్నే మంజుల అనే మహిళను ఢీకొట్టి ఆపకుండా అతివేగంగా పారిపోతున్న కంటైనర్ లారీని తమ ప్రాణాలకు తెగించి వెంబడించి పట్టుకున్న రిపోర్టర్ చిక్కుడు మహేష్, బోయిని రాజుల ధైర్యసాహసాలను చేగుంట ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి అభినందించారు. ప్రమాదం జరిగిన వెంటనే కంటైనర్ ఆపకుండా వెళ్ళిపోతుండగా, అటుగా వెళ్తున్న చిక్కుడు మహేష్, బోయిని రాజులు సమయస్ఫూర్తితో,స్పందించి తమ ద్విచక్ర వాహనంపై ఆ వాహనాన్ని చాకచక్యంగా వెంబడించారు. లారీని అడ్డుకొని డ్రైవర్‌ను పట్టుకున్న యువకులు, వెంటనే పోలీసులకు సమాచారం అందించి అప్పగించారు. ఈ నేపథ్యంలో ఆదివారం చేగుంట పోలీస్ స్టేషన్‌లో స్థానిక ఎస్సై జి. చైతన్య కుమార్ రెడ్డి సదరు యువకుల సాహసాన్ని ప్రత్యేకంగా మెచ్చుకున్నారు. సమాజంలో ప్రమాదాలు జరిగినప్పుడు ఇలాంటి ధైర్యవంతులైన యువకుల ఆవశ్యకత ఎంతైనా ఉందని కొనియాడుతూ ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి వారిద్దరినీ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చేగుంట పోలీస్ సిబ్బంది, మీడియా మిత్రులు మొజమిల్, కొండి శ్రీనివాస్, మధు, చౌదరి శ్రీనివాస్, స్టాలిన్ నర్సింలు, శబ్బని శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్యం నుండి గ్రామాన్ని కాపాడండి



మన ప్రజ ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట జూన్ 28:కాలుష్యం నుండి గ్రామాన్ని కాపాడాలి అంటూ చేగుంట మండలం పోలం పల్లి గ్రామస్తులు అధికారులను కోరుకుంటున్నారు, గ్రామస్తుల వివరాల ప్రకారం గ్రామ శివారులో ఉన్న డెక్కన్ పేపర్ పరిశ్రమ నుండి విపరీతంగా రాత్రి సమయంలో పొగ వదలడంతో పోలంపల్లి గ్రామం మొత్తం బూడిదమయంగ మారిపోతుం దన్నారు.పరిశ్రమ యాజమాన్యానికి గ్రామస్తులు సమస్య వివరించిన యాజమాన్యం పట్టించుకోకపోవడంతో గ్రామంలో ఉదయం లేచేసరికి బయట పెట్టిన వాహనాలు, ఆరుబయట ఆరవేసిన బట్టలు ఆ బట్టల పై, తెలుపు నలుపు బూడిద ఉంటుందన్నారు. గ్రామంలోకి ఇలా బూడిద వదలడం వలన ఆస్తమా రోగులకు గాలి పీల్చుకోవడం ఇబ్బందిగా మారి, తీవ్ర అనారోగ్యానికి గురవుతు ఆస్పత్రి పాలు అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశార, అధికారులు వెంటనే స్పందించి అట్టి యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు తప్ప భానుచందర్ కొండి మల్లేశం యాట చంద్రములు అన్నారు,

## పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

## సి హెచ్ ఓ అన్సోద్దిన్




మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట , జూన్ 28,:ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం లో చేగుంట సి హెచ్ ఓ అన్సోద్దిన్ అన్నారు,, ప్రభుత్వం నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని, ఏ చిన్నారి కూడా పోలియో చుక్కలు తీసుకోకుండా మిగిలిపోకూడదని కోరారు. ప్రజలు తమ పరిసరాల్లోని ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు స్థానిక , ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

## పెద్ద శంకరం పేట్ చైతన్య , డాన్ బాస్కో ప్రైవేట్ స్కూల్స్ పై చర్యలు తీసుకోవలి



మెదక్ జిల్లా:- మండలం పెద్ద శంకరంపేట్ :ఈ సందర్భంగా ఆయన పెద్ద శంకరంపేట్ మండల కేంద్రంలో ఉన్న పలు ప్రైవేట్ స్కూల్స్ పర్యవేక్షణ చేసి జగన్ మాట్లాడుతూ...... చైతన్య స్కూల్లో పదో తరగతి విద్యార్థులకు నలభై వేలు తీసుకుంటున్నారని స్కూల్ లోపలనే బుక్స్ యూనిఫార్మ్స్ అమ్ముతున్నారని అన్నరు విద్యకు చట్టం నిబంధనలు పాటించకుండా ప్రైవేట్ స్కూల్స్ నడుస్తున్నాయని ఆయన అన్నారు. విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు చైతన్య స్కూల్, డాన్ బాస్కో స్కూల్ యజమాన్యం ఇష్టం వచ్చినట్లు ఫీజులు తీసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆటస్థలం లేకుండా స్కూల్ నడుస్తున్నప్పటికీ ఎంఈఓ గారు ఏం చేస్తున్నారని ఆయన మండి పడ్డారు బస్సులు భద్రత ప్రమాణాలు లేకుండా నడుస్తున్నాయని వెంటనే ఆర్టిఏ అధికారులు సీజ్ చేయాలని ఆయన తెలియజేశారు స్కూల్ లోపలనే యూనిఫార్మ్స్ బుక్స్ నోట్ బుక్స్ అమ్ముతున్న విద్యాధికారులు నిద్రమత్తులో మునిగిపోయారా అని ఆయన అన్నారు ఇప్పటికైనా ప్రైవేట్ స్కూల్లో పై చర్యలు తీసుకోవాలని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యు ఎస్ ఎఫ్ ఐ మండల నాయకులు వేణు, రాజు, నవీన్ పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ తలారి కిషన్ కుటుంబ శుభకార్యాలకు హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ పల్లా



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,కొమురవెల్లి, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం.సిద్దిపేట జిల్లా, కొమురవెల్లి మండల మాజీ ఎంపీపీ తలారి కిషన్,తల్లిదండ్రుల షష్టిపూర్తి మహోత్సవం సందర్భంగా,అలాగే తలారి కిషన్,కుమారుడి దోతి ఫంక్షన్ /సాంప్రదాయ శుభకార్యం కార్యక్రమానికి జనగామలోని కిష్టంపేట శ్రీ మల్లికార్జున గార్డెన్స్‌లో జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,తలారి కిషన్,తల్లిదండ్రులకు షష్టిపూర్తి శుభాకాంక్షలు తెలియజేసి,వారు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో చిరకాలం జీవించాలని ఆకాంక్షించారు.అలాగే చిన్నారిని ఆశీర్వదించి, ఆరోగ్యంగా,ఉన్నత స్థాయికి ఎదిగి కుటుంబానికి మంచి పేరు తీసుకురావాలని మనస్ఫూర్తిగా దీవించారు.

## ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి కృషి ఫలితం



మన ప్రజాప్రతినిధి దినపత్రిక,చేర్యాల, నగామనియోజకవర్గం :జనగామ నియోజకవర్గం.జనగామ నియోజకవర్గంలో రెవెన్యూ పరిపాలనను మరింత ఆధుని కీకరించి,ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా మరో కీలక ముంద డుగు పడింది.జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,అసెంబ్లీలో ఈ అంశాన్ని ప్రస్తావించడంతో పాటు, తదనంతరం ప్రభు త్వంతో సాగించిన సమన్వయ ఫలితంగా తరిగొప్పుల,కొమురవెల్లి,దూల్మిట్ట,మద్దూరు మండల కేంద్రాల్లో నూతన తహసీల్దార్ కార్యాలయ భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా అనుమతి మంజూరు చేసింది.ఈ నాలుగు మండలాల్లో ప్రస్తుతం రెవెన్యూ కార్యాలయాలు అద్దె భవ నాల్లో లేదా శిథిలావస్థలో కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు,ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,పలుమార్లు రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు.సంబంధిత శాఖ మంత్రి, ఉన్నతాధికారులతో వరుస సమావేశాలు నిర్వహించి,ప్రతిపాదనలు సమర్పించడం ద్వారా ఈ అంశాన్ని నిరంతరం ప్రభుత్వ దృష్టిలో ఉంచారు.ఆయన ప్రత్యేక చొరవతో రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రెవెన్యూ శాఖ ద్వారా పరిపాలనా అనుమతులు జారీ చేయడంతో పాటు నిధులను కూడా మంజూరు చేసింది. నాలుగు మండలాల్లో ఒక్కో తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి రూ.2.25 కోట్ల చొప్పున మొత్తం తొమ్మిది కోట్లు కేటాయించింది.మొత్తంగా నూతన భవనాల నిర్మాణం పూర్తయిన తర్వాత ప్రజలకు రెవెన్యూ సేవలు మరింత వేగంగా అందడంతో పాటు ఉద్యోగులకు కూడా మెరుగైన పని వాతావరణం ఏర్పడనుంది.జనగామ నియోజ కవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి నిరంతరం చేస్తున్న కృషికి ఈ పరిపాలనా అనుమతి మరో నిదర్శనమని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలి



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,మద్దూరు, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం.మద్దూర్ మండలం, లద్దునూర్ గ్రామంలో ముదిరాజ్ కులస్తులు అత్యం త భక్తిశ్రద్ధలతో ఏర్పాటు చేసిన పెద్దమ్మ,పెద్దరాజుల విగ్రహ ప్రతిష్ఠాపన కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది.ఈ కార్యక్రమానికి ఆదివారం ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొ న్నారు. అనంతరం ముదిరాజ్ కులస్తులు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగ తం పలికి,శాలువాతో సన్మానించారు.అనంతరం ఎమ్మెల్యే పల్లా,మాట్లాడుతూ..అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి ఒక్కరి ఇంటా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలి.మన సంస్కృతిని,సంప్రదాయాలను కాపాడుకోవడం మనందరి బాధ్యతని, కులదైవాలను పూజించడం వల్ల గ్రామంలో సుఖశాంతులు వెల్లివిరుస్తాయి..ముదిరాజ్ కులస్తుల ఐక్యత అభినందనీయం. గ్రామాభివృద్ధికి తనవంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



మన ప్రజాప్రతినిధి దినపత్రిక,నర్మెట, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం.నర్మేట మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో టీకా పంపిణీ కార్యక్రమంలో జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన పోలియో కేంద్రంలో ఓ చిన్నారికి స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరోగ్యశాఖ అధికారులు,వైద్య సిబ్బందితో మాట్లాడి పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణ, పోలియో చుక్కల పంపిణీ విధానం,లక్ష్యం గా నిర్దేశించిన చిన్నారుల సంఖ్య, గ్రామాల వారీగా చేపట్టిన ఏర్పాట్లు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం తల్లిదండ్రుల తో మాట్లాడి ఐదేళ్లలోపు వయస్సు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు.అనంతరం ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ సమాజంలో పోలియో మహమ్మారిని పూర్తిగా నిర్మూలించడమే మన అందరి బాధ్యత..ఐదేళ్లలోపు వయస్సు ఉన్న ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయించుకోకుండా మిగిలిపోకూడదు.ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లల కు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు.ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందినప్పుడే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుంది.. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు,సిబ్బంది, ఆశా వర్కర్లు,అంగన్‌వాడీ కార్యకర్తలు,గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా కృషి చేయాలని సూచించారు.అలాగే ప్రజాప్రతినిధులు,స్వచ్ఛంద సంస్థలు,ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై పోలియో రహిత సమాజ నిర్మాణానికి సహ కరించాలని ఎమ్మెల్యే, పిలుపునిచ్చారు.

## పోలియో రహిత సమాజ నిర్మాణం మనందరి బాధ్యత!



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,దూళిమిట్ట, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం. దూలిమిట్ట మండలం,జాలపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ కమలాకర్ యాదవ్,ఆధ్వర్యంలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, ఒక్క చిన్నారి కూడా మిగిలిపోకుండా తల్లిదండ్రులు బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.పిల్లల ఆరోగ్య పరిరక్షణలో పోలియో చుక్కలు అత్యంత కీలకమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పరుశురాం గౌడ్,అంగన్వాడి టీచర్ పద్మ,ఆశ వర్కర్ మన్నెమ్మ,గ్రామ ప్రజలు, చిన్నారులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొని పోలియో చుక్కలు వేయించుకున్నారు.

మన ప్రజాప్రతినిధి



# నిండు జీవితానికి రెండు చుక్కలు



మన ప్రజాప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం: జనగామ నియోజకవర్గం.చేర్యాల మున్సిపాలిటీ పరిధిలోని వైశ్య భవనంలో,మరియు పలు వార్డుల్లో నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పూర్మ ఆగం రెడ్డి మాజీ కొమురవెల్లి దేవస్థానం చైర్మన్ ఆడెపు చంద్రయ్య,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుట్టి బిక్షపతి,సయ్యద్ ఫజియోద్దీన్,ఆదివారం ప్రారంభించారు.చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ప్రతి తల్లిదండ్రుల బాధ్యత. పోలియో నిర్మూలనలో ప్రభుత్వం చేపడుతున్న ఈ మహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజలందరూ సహకరించాలి.ప్రతి ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు మిస్ కాకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి" అని పిలుపునిచ్చారు.చేర్యాల మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని,అవసరమైతే ఆరోగ్య సిబ్బందికి సహకరించాలని సూచించారు.చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో ఆరోగ్య శాఖ,ఆశ వర్కర్లు,మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

# చిన్నారుల ఆరోగ్యమే దేశ భవిష్యత్తు



మనప్రజాప్రతినిధి రాంపూర్ గ్రామం: చిన్నారుల ఆరోగ్యమే దేశ భవిష్యత్తు పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్నలిసర్పంచ్ కొడూరు మమతరాజు.చిన్నారులను పోలియో మహమ్మారి నుంచి శాశ్వతంగా రక్షించేందుకు ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమం రాంపూర్ మండలం సిద్దిపేట రూరల్ గ్రామం రాంపూర్ సర్పంచ్ మమత రాజు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగాసర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ప్రతి తల్లిదండ్రుల బాధ్యత అని,ఆరోగ్యవంత మైన చిన్నారులే దేశానికి నిజమైన సంపద అని తెలిపారు. పోలియో నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి" అని అన్నారు.ఒక్క చిన్నారి కూడా మిగిలిపోకుండా చూడాలని వైద్య సిబ్బందికి సూచించారు. ప్రజలందరూ ఆరోగ్య శాఖకు సహకరించి పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ బాలమణి ,మరియు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# SIR కార్యక్రమంలో బిఎల్ఎ లు జాగ్రత్తగా ఉండాలి



మన ప్రజాప్రతినిధి దినపత్రిక, తరిగొప్పుల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి మరియు జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు శ్రీమతి లకావత్ ధన్వంతి ఆదేశాల మేరకు,తరిగొప్పుల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ తరిగొప్పుల మండల అధ్యక్షులు, వగలబోయిన యాదగిరి గౌడ్,ఆధ్వర్యంలో తరిగొప్పుల గ్రామ శాఖ అధ్యక్షులు పండుగ కనకయ్య అధ్యక్షతన, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది.తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం పరిధిలో నిర్వహిస్తున్న (SIR) ప్రక్రియలో భాగంగా తరిగొప్పుల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బిఎల్ఎ లు అప్రమత్తంగా ఉండి ఓటర్ జాబితాను సరి చూసుకోవాలని(SIR)ప్రక్రియలో భాగంగా అకారణంగా ఓట్ల తొలగింపు జరుగుతుందని కావున బిఎల్ఎ లు,అప్రమత్తంగా ఉండాలని,వారికి దిశా నిర్దేశం చేయడం జరిగినది.తరిగొప్పుల గ్రామ కాంగ్రెస్ పార్టీ బిఎల్ఎ కి తరిగొప్పుల మండల పార్టీ అధ్యక్షులు వగలబోయిన యాదగిరి గౌడ్ మరియు తరిగొప్పుల గ్రామ సర్పంచ్ శ్రీమతి అర్జుల జ్యోతి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో గుర్తింపు కార్డులు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా తరిగొప్పుల గ్రామ సర్పంచ్ శ్రీమతి అర్జుల జ్యోతి మసుదన్ రెడ్డి,మాట్లాడుతూ తరిగొప్పుల గ్రామంలో నిర్వహిస్తున్న ా×= ప్రక్రియలో బిఎల్ఏలు అప్రమత్తంగా ఉండాలని వారికి సూచించడం జరిగినది.ఈ సందర్భంగా తరిగొప్పుల మండల పార్టీ అధ్యక్షులు వదలబోయిన యాదగిరి గౌడ్,మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు అయినా తరిగొప్పుల మండల కేంద్రానికి తహసిల్దార్ భవన నిర్మాణానికి కృషి చేసినటువంటి నియోజకవర్గం ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి కి మరియు గృహ నిర్మాణ మరియు రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి తరిగొప్పుల మండలం ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలపడం జరిగినది.అదేవిధంగా తరిగొప్పుల మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ అర్జుల మధుసూదన్ రెడ్డి,మాట్లాడుతూ తరిగొప్పుల గ్రామ అభివృద్ధికి సుమారు కోటి రూపాయల నిధులు మంజూరు చేసినటువంటి నియోజకవర్గం ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి మరియు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలపడం జరిగినది.ఈ కార్యక్రమంలో,చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అర్జుల పోసిరెడ్డి,జనగామ జిల్లా కార్యదర్శి బృంగి శివకుమార్,తరిగొప్పుల మండల కిసాన్ సెల్ అధ్యక్షులు.కల్వరాజు,తరిగొప్పుల మండల ప్రధాన కార్యదర్శి మచ్చ నిత్యానందం,తరిగొప్పుల మండల ఉపాధ్యక్షులు సిరిగిరి దాసు,తరిగొప్పుల మండల బిఎల్ఎల కోఆర్డినేటర్ పింగిలి ఇంద్రారెడ్డి,తరిగొప్పుల మండల బీసీ సెల్ అధ్యక్షులు మంద చంద్రయ్య,తరిగొప్పుల గ్రామ శాఖ ఉపాధ్యక్షులు చెన్నూరి మహేందర్,తరిగొప్పుల మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎరవెల్లి పోశయ్య,తరిగొప్పుల గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు సుంకరి యాదగిరి,తరిగొప్పుల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ రెడ్డి,తరిగొప్పుల మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎడ్ల నవీన్ కుమార్,జగ్గయ్యపేట బి ఎల్ ఎ.జల్తారు మహేందర్,యువజన నాయకులు చెన్నూరి సుధాకర్,సంపత్,తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ కమిషనర్ జి.రామలింగం



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ పరిధిలోని జవహర్ నగర్ వార్డ్ నందు గౌరవ డిప్యూటి కమీషనర్ జి.రామలింగం పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని 5 ఏళ్ల లోపు ఉన్న చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# అక్బర్‌పేట భూంపల్లి మండల తహసీల్దార్ కార్యాలయ భవనానికి రూ.2.25 కోట్ల నిధులు



మనప్రజాప్రతినిధి.దుబ్బకానియోజకవర్గం.సిద్దిపేట జిల్లా.అక్బర్‌పేట భూంపల్లి మండల తహసీల్దార్ కార్యాలయ భవనానికి రూ.2.25 కోట్ల నిధులుకాంగ్రెస్ ప్రభుత్వానికి, చెరుకు శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన పాతూరి వెంకటస్వామి గౌడ్.కూతురు కుమారస్వామి.అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరు వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ మండల ప్రజల ఎన్నో ఏళ్ల కల నెరవేరే దిశగా నేడు తెలంగాణ ప్రజా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని అక్బర్‌పేట భూంపల్లి మండల నూతన తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి రూ.2.25 కోట్ల నిధులను మంజూరు చేయడంతో మండల ప్రజల్లో ఆనందం నెలకొందని ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. రేవంతన్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ మండలానికి శాశ్వత తహసీల్దార్ కార్యాలయ భవనం అవసరమనే ప్రజల చిరకాల డిమాండ్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చడం అభినందనీయమని అన్నారు. ఆధునిక వసతులతో నిర్మించనున్న ఈ కార్యాలయం ద్వారా రెవెన్యూ సేవలు మరింత వేగవంతంగా, పారదర్శకంగా ప్రజలకు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.ఈ నిధులను మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర గిరిజన, మహిళా & శిశు సంక్షేమ శాఖ మంత్రి దానసరి సీతక్క, రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం & సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా, మండల ప్రజల సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి నిధుల మంజూరుకు నిరంతరం కృషి చేసిన దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డికి మండల ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, గ్రామీణాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రానున్న రోజుల్లో మండలానికి మరిన్ని అభివృద్ధి పనులు తీసుకువచ్చేందుకు కృషి కొనసాగుతుందని పాతూరి వెంకటస్వామి గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు నీల ప్రభాకర్, అన్నబోయిన చంద్రశేఖర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కూతురు కుమారస్వామి, మాజీ దుబ్బాక ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు మంద చంద్రసాగర్, మాజీ ఎంపీటీసీ పాతూరి శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్లు జీడిపల్లి రమేష్, రామగల్ల స్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోరంద రవీందర్ రెడ్డి, బాల్తే వెంకటేశం, ఉత్తం నరేష్, ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, పోతారం రాజు, వెలుపుల యాదయ్య ముదిరాజ్, మహమ్మద్ సాదిక్, కడవెరుగు జగన్, మధుగని వెంకట్ యాదవ్, కడవెరుగు నగేష్, బండి స్వామి గౌడ్, కూతురు స్వామి, పాతూరి ప్రదీప్ రెడ్డి, పాతూరి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మిరుదొడ్డి మండల పరిధిలో ఆల్వాల్ గ్రామంలో ముగిసిన గీత పారాయణం



మనప్రజాప్రతినిధి మిరుదొడ్డి మండలం సిద్దిపేట జిల్లా:మిరుదొడ్డి మండల పరిధిలో ఆల్వాల్ గ్రామంలో ముగిసిన గీత పారాయణం భగవద్గీత పారాయణం చేస్తున్న భక్తులు అల్వాల మిడిదొడ్డి మండలం హనుమాన్ భక్తుల కమిటీ ఆధ్వర్యంలో అల్వాల గ్రామంలో నిర్వహిస్తున్న భగవద్గీత పారాయణం ఆదివారం ముగిసింది 50 ఏండ్లుగా ప్రతి ఏటా గీత పారాయణం నిర్వహిస్తున్నారు.అందులో భాగంగా ఈ ఏడాది గీతా పారాయణం 9 రోజులలో 18 అధ్యాయాలు ఆదివారం పూర్తి చేశారు.హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని గీతా పారాయణం విజయవంతం చేశారు.

# ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం.ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చేర్యాల పట్టణ కేంద్రంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చేర్యాల పట్టణ కేంద్రానికి చెందిన బస్వరాజు రాజయ్య(70)ఆటో రిక్షా నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తీసుకెళ్లారు.పనులు చేయవద్దని విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్లు చెప్పడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఆదివారం మృతి చెందారు.మృతునికి కుమారుడు,ఇరువురు కుమార్తెలు ఉన్నారు.కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ గూడ అపూర్వరెడ్డి తెలిపారు.

# ఫలించిన కొమ్మూరి కృషి



మన ప్రజాప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం. జనగామ నియోజకవర్గంలో రెవెన్యూ పరిపాలనను మరింత ఆధునీకరించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా మరో కీలక ముందడుగు పడింది. జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి,ప్రభుత్వ దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లడంతో పాటు,సంబంధిత అధికారులతో నిరంతరం సమన్వయం కొనసాగించిన ఫలితంగా తరిగొప్పుల, కొమురవెల్లి, దూల్మిట్ట, మద్దూరు మండల కేంద్రాల్లో నూతన తహసీల్దార్ కార్యాలయ భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా అనుమతి మంజూరు చేసింది.ఈ నాలుగు మండలాల్లో ప్రస్తుతం రెవెన్యూ కార్యాలయాలు అద్దె భవనాల్లో లేదా శిథిలావస్థలో కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, కొమ్మూరి ప్రతాప్ రెడ్డి,పలుమార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు.సంబంధిత శాఖ ఉన్నతాధికారులతో సమావేశాలు నిర్వహించి,ప్రజల అవసరాలను వివరించి ఈ అంశాన్ని నిరంతరం ప్రభుత్వ దృష్టిలో ఉంచారు.ఆయన ప్రత్యేక చొరవతో రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రెవెన్యూ శాఖ ద్వారా పరిపాలనా అనుమతులు జారీ చేయడంతో పాటు నిధులను కూడా మంజూరు చేసింది. నాలుగు మండలాల్లో ఒక్కో తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి రూ.2.25 కోట్ల చొప్పున మొత్తం తొమ్మిది కోట్లు కేటాయించింది.నూతన భవనాల నిర్మాణం పూర్తయిన అనంతరం ప్రజలకు రెవెన్యూ సేవలు మరింత వేగవంతంగా అందడంతో పాటు ఉద్యోగులకు కూడా మెరుగైన పని వాతావరణం ఏర్పడనుంది.జనగామ నియోజకవర్గ అభివృద్ధికి,ప్రజల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తోందని,కొమ్మూరి ప్రతాప్ రెడ్డి,కృషికి ఈ పరిపాలనా అనుమతి మరో నిదర్శనమని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.అలాగే కొమురవెల్లి మండలానికి తహసీల్దార్ కార్యాలయ నూతన భవనం మంజూరు కావడానికి నిరంతరం కృషి చేసిన కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ కి కొమురవెల్లి మండల ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న విఠల్ నాయక్



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :కాప్రా పరిధిలోని గాంధీ నగర్ లో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ, వైస్ చైర్మన్ విటల్ నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఈ కార్యక్రమానికి విజయవంతం చేశారు. ఈ సందర్భంగా విటల్ నాయక్ మాట్లాడుతూ చిన్నపిల్లలు 5 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకు తప్పకుండా పాల్స్ పోలియో చుక్కలు వేయించాలని మీరు వేయించే రెండు చుక్కలు మీ చిన్నారుల జీవితానికి శ్రీరామరక్ష అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జి సత్యనారాయణ, తన్నీరు శ్రీహరి, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మేడ్చల్ రూరల్ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులుగా లావుడ్యా రామ్ నాయక్ నియామకం



మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్:మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ గారి ప్రతిపాదనలతో తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు రామచందర్ రావు గారి ఆదేశాల మేరకు, రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు నేనావత్ రవి నాయక్ మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ గిరిజన మోర్చా అధ్యక్షులుగా లావుడ్యా రామ్ నాయక్ గారిని నియమిస్తూ జాబితాను విడుదల చేశారు. ఈ సందర్భంగా లావుడ్యా రామ్ నాయక్ గారికి పార్టీ నాయకులు, కార్యకర్తలు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో, గిరిజన సమాజ సంక్షేమం కోసం కృషి చేయడంలో మరియు మేడ్చల్ రూరల్ జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయడంలో ఆయన సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.

## అన్నదాతలకు అండగా ప్రజా ప్రభుత్వం..







మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈనెల 30 న చింతకాని మండలంలో 'రైతు ఆశీర్వాద సభ' చింతకాని మండలంలో నిర్వహించే రైతు ఆశీర్వాద సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి ఖమ్మంరాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సాహసోపేత నిర్ణయాలతో అన్నదాతలకు కొండంత అండగా నిలుస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురం గ్రామంలో ఈనెల 30వ తేదీ మంగళవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్న 'రైతు ఆశీర్వాద సభ' ఏర్పాట్లను ఆదివారం ఆయన వ్యవసాయ శాఖ కార్యదర్శి కే. సురేంద్ర మోహన్, కమిషనర్ గోపి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సభా ప్రాంగణం, హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్ ప్రాంతాలను అధికారులతో కలిసి సమగ్రంగా పరిశీలించిన మంత్రి, భారీ వర్షాలు కురిసినా కార్యక్రమానికి ఎలాంటి అంతరాయం కలగకుండా జర్మన్ హ్యాంగర్లు, తగిన భద్రత, ట్రాఫిక్ నియంత్రణ తదితర ఏర్పాట్లను అత్యున్నత ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూలి, వర్షాకాలం నేపథ్యంలో భారీ వర్షాల సూచనలు ఉన్నప్పటికీ ప్రభుత్వం అన్ని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టిందని, ఎలాంటి పరిస్థితులు ఎదురైనా రైతు ఆశీర్వాద సభ అనుకున్నదానికంటే మరింత ఘన విజయాన్ని సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. భారీ సంఖ్యలో రైతులు సభకు హాజరవుతారని, ఈ సభ రైతు సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం గత రెండున్నరేళ్లలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ రైతు పక్షపాత ప్రభుత్వంగా నిలిచిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తీసుకున్న సాహసోపేత నిర్ణయాల వల్ల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా రైతులకు నష్టం కలగకుండా ప్రభుత్వం కొనుగోలు చేసిందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన చెల్లింపులను వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లో జమ చేసి ప్రభుత్వం రైతుల పట్ల తన నిబద్ధతను చాటుకుందని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కల సమన్వయంతో, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం అందరూ కలిసి ఈ రైతు ఆశీర్వాద సభను రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయే విజయవంతమైన కార్యక్రమంగా నిర్వహించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఇందిరమ్మ రాజ్యం లక్ష్యాలతో ప్రజా ప్రభుత్వం పేదలు, రైతులు, మహిళలు, యువత సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. కేవలం రెండేళ్లలోనే రికార్డు స్థాయిలో 72 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, త్వరలో మరిన్ని వేలాది ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేస్తామని చెప్పారు. కోటి మంది మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి అవినీతికి తావు లేకుండా లబ్ధిదారుల ఖాతాల్లోనే నేరుగా నిధులు జమ చేస్తున్నామని, గ్రామీణ ప్రాంతాల్లో 2.5 లక్షల ఇళ్లు, పట్టణ ప్రాంతాల్లో లక్ష ఇళ్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. అసంపూర్తిగా ఉన్న కాళేశ్వరం, సీతారామ ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్ర రహదారుల అభివృద్ధి కోసం రూ.22 వేల కోట్లను ముఖ్యమంత్రి మంజూరు చేయడం అభివృద్ధిపై ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ ఏర్పాట్ల పరిశీలనలో ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, జారే ఆదినారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## ఆత్మకూరు గ్రామంలో మృతి చెందిన ఆవు



సదాశివపేట మండల//( మన ప్రజా ప్రతినిధి):సదాశివపేట మండలం ఆత్మకూరు గ్రామం ఆదివారం రోజు పిడుగుపడి ఓ పాడి ఆవు మృతి చెందింది పశువులను మేపుకుంటూ రైతు గొల్ల సురేందర్ కురిసిన వర్షంతో పాటు ఉరుములు మెరుపులతో కూడిన పిడుగు పడి ఈ సంఘటనలో గొల్ల సురేందర్ కు చెందిన అవు మృతి చెందింది పిడుగుపాటుకు ఆవు మృతి చెందడం ఆవులను మేపుకుంటూ జీవనం సాగించుకుంటున్నాడు రోజు మాదిరిగా ఈరోజు ఆవులు మేపడానికి వెళ్లి మధ్యాహ్నం సమయంలో వర్షపు కారణంగా పిడుగు పడి తనకు ఉన్న ఒక ఆవు మృతి చెందింది. న్యాయం జరిగేలా చూడాలని అధికారులను కోరారు

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి సర్పంచ్ గంగాధర్ పాటిల్





మనప్రజాప్రతినిధి//కంగ్టి:సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలం నాగంపల్లి గ్రామంలో ఆదివారం మహిళల ఉచిత శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గ్రామ స్వరాజ్యసంస్థ మండల కోఆర్డినేటర్ మహానంద ఆధ్వర్యంలో నెలరోజులు ఉచిత శిక్షణ ఇచ్చారు. ఈ మేరకు 50 శాతం సబ్సిడీ కింద శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్పంచ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు సంగ్ శెట్టి తదితరులు ఉన్నారు. అదేవిధంగా మహిళలు బయటకి రావాలంటే రకరకాలు ఇబ్బంది ఉంటాయి 30 రోజులు ట్రైనింగ్ అంటే ఆశ్రమాసిగా కాదు కానీ మా గ్రామంలో 30 రోజులు ట్రైనింగు ధైర్యంతో వచ్చి నేర్చుకొని మాకు 30 రోజులు ఎలా గడిచిపోయినాయో తెలువదు చాలా సంతోషంతో ఎంత గొప్పగా సాధించమని సంతోషంతో గ్రామ స్వరాజ్య సంస్థ మా గ్రామ మహిళల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాము మరి ముఖ్యంగా మన విలేజ్ కి వచ్చి మా అందరికీ ధైర్యం చెప్పి సొంతంగా మీ కాలు మీద మీరు ఉండాలని మాకు ముందడుగు వేయడానికి సహాయం చేసిన మండల కోఆర్డినేటర్ ఆలూరి మహానంద అక్క గారికి మా అందరి తరఫునుంచి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాము.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమం



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్:మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ పరిధిలో జవహర్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమం అత్యంత విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 5 ఏళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేశారు. డాక్టర్ విజయ్ చంద్ర పర్యవేక్షణలో జరిగిన. ఈ కార్యక్రమంలో ఆయుష్ డాక్టర్ విజయ కుమారి, ఎంపీహెచ్ఈఓ టైటస్, ఫార్మసీ ఆఫీసర్ చంద్ర శేఖర్, నర్సింగ్ ఆఫీసర్ సుజాత,మరియు డీఈఓ అర్షియా,పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయడంలో చురుకైన పాత్ర పోషించారు. ఏ ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయించుకోకుండా మిగిలిపోకూడదనే ఉద్దేశంతో ఆరోగ్య సిబ్బంది ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమం ద్వారా జవహర్‌నగర్ ప్రాంతంలోని చిన్నారులందరికీ పోలియో రక్షణ కవచాన్ని అందించినట్లు అధికారులు తెలిపారు

## పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :ఉప్పల్ నియోజకవర్గంలోని ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పిహెచ్సి తో పాటు ఉప్పల్ డివిజన్ పరిధిలోని లక్ష్మీనారాయణ కాలనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేశాన్ని పోలియో రహితంగా నిలబెట్టడంలో ప్రతి తల్లిదండ్రి బాధ్యతగా తమ ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజారోగ్య కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయించకుండా మిగిలిపోకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డిఎంహెచ్ఓ డాక్టర్ ఉమా గౌరీ మాట్లాడుతూ, పోలియో నిర్మూలనలో ప్రజల సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఆరోగ్య శాఖ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేయించే కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆరోగ్య శాఖ అధికారులు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.